


# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 7 జూలై 2026 పేజీలు : 8

# రోడ్డు రూలర్‌తో 121 మోడీ ఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం



పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వాహణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

చిన్నపిల్లలకు, మహిళలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్యలు

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి

మాడిఫైడ్ సైలెన్సర్లు కనిపించిన, అనధికారికంగా పోలీస్ సైరన్ వినియోగించిన జిల్లా పోలీసులకు సమాచారం అందించాలి

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సోమవారం సమీక్షను నిర్వహించారు.



జేబీసీసీఐ--12 తక్షణ ఏర్పాటు కోరుతున్న కార్మికులు

వేతన సవరణల ఆలస్యం వల్ల భారీ ఆర్థిక నష్టం భయం

జాతీయ సంఘాలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి

ఎన్‌సీడబ్ల్యూఏ-12 వేతన ఒప్పందంపై దేశ వ్యాప్త ఆందోళన తప్పదా..?



# తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు తొలి ప్రాధాన్యతతో పెన్షన్లు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

## ఏపీ తరహాలో నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని

## తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్

**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా వంటి తీవ్రమైన రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని ప్రత్యేక కేటగిరీగా గుర్తించి, వికలాంగుల కొత్త పెన్షన్లలో తొలి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఉచిత బస్ పాసులను తక్షణమే మంజూరు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గుర్తించిన 21 రకాల వైకల్యాల పరిధిలోకి తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా వంటి వ్యాధులను చేర్చిన నేపథ్యంలో, ఈ బాధితులకు ప్రత్యేకంగా సంక్షేమ చర్యలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత నెల జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రెండు లక్షల మంది వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అయితే నెల రోజులు గడిచినా ఇప్పటివరకు కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలసేమియా, డయాలసిస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తోందని పేర్కొన్న ఆయన, తెలంగాణలో కూడా ఇదే తరహా విధానాన్ని అమలు చేయాలని కోరారు. తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా వ్యాధులు జీవితాంతం చికిత్స అవసరమయ్యే తీవ్రమైన వ్యాధులని, ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. ఈ వ్యాధుల కారణంగా పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు వైద్య ఖర్చులు భరించాల్సి వస్తోందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కుటుంబాలపై ఈ భారం అధికంగా పడుతోందన్నారు. వైద్య సేవల కోసం బాధితులు తరచూ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కేంద్రాలు, హైదరాబాద్‌లోని ప్రత్యేక వైద్య నిపుణులను సంప్రదించాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో ఉచిత బస్ పాసులు అత్యంత అవసరమని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు 21 రకాల వైకల్యాలు ఉన్న వారందరికీ ఉచిత బస్ పాసులు అందించాలని కోరారు. ఈ



ఏడాదిలోనే తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించి, తొలి ప్రాధాన్యతతో పెన్షన్లు, ఉచిత బస్ పాసులు మంజూరు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు ఇసంపెల్లి సత్యనారాయణ, మడావి ధర్మేందర్, ఈశ్వర్‌రోజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా గనుల్లో వరుస ప్రమాదాలు ఆందోళనకరం

**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్**

**మంచిర్యాల, 7,జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా గనుల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్‌రావు నాయకత్వంలో డా. బి. జనక్ ప్రసాద్, కేంద్ర నాయకులు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ బృందం సభ్యులు పి. తిరుపతి రాజు, గరిగ స్వామి, ల్యాగల శ్రీనివాస్ తదితరులు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌ను కార్యాలయంలో కలిసి గనుల్లో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, జూన్ 5న ఆర్కే న్యూటెక్ గనిలో హాలర్ ఆపరేటర్ బి. వంశీకృష్ణ తీవ్ర ప్రమాదానికి గురికావడం, జూన్ 7న ఎస్ఆర్‌పీ-3 గనిలో ట్రామర్ కార్మికుడు దండు శ్రీకాంత్‌తో పాటు మరో కార్మికుడు గాయపడటం, తాజాగా ఎస్ఆర్‌పీ-3 గనిలో సైడ్ ఫాల్ కారణంగా కోల్ కట్టర్ కార్మికులు మహేందర్, రవి, సంపత్ ప్రమాదానికి గురికావడం వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. సీనియర్ కార్మికులు, మైనింగ్ సూపర్‌వైజర్లతో మాట్లాడి వివరాలు సేకరించిన అనంతరం సంబంధిత గనుల మేనేజర్ల పనితీరు లోపాలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉత్పత్తి లక్ష్యాల పేరుతో అధికారుల పర్యవేక్షణ లోపించడం, కార్మికులపై తీవ్ర పని ఒత్తిడి పెంచడం, తగిన మ్యాన్‌పవర్, పనిముట్లు, మెటీరియల్స్, భద్రతా



పరికరాలు అందించకుండా పనులు చేయించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రమాదం జరిగిన వెంటనే విధుల్లో ఉన్న మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులపై బాధ్యత మోపుతూ అధికారులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్నారని విమర్శించారు. గనుల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో నిర్లక్ష్యం కారణంగా కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ సూపర్‌వైజర్లపై అనవసర ఒత్తిడి తగ్గించి, వారు సమర్థవంతంగా పర్యవేక్షించగల పరిధిలోనే పనులు కేటాయించాలని, అవసరమైన మ్యాన్‌పవర్, భద్రతా పరికరాలు, మెటీరియల్స్ అందించి ప్రమాదరహిత వాతావరణం కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికుల్లో నెలకొన్న ప్రాణభయాన్ని తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే ఈ అంశాన్ని ఉన్నతాధికారులతో పాటు డీజీఎంఎస్ దృష్టికి కూడా తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్‌రావు, కలవేని శ్యామ్, జీవన్ జోయల్, పేరం రమేష్, ఏ. రవీందర్ రెడ్డి, పెన్నింటి మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, జీవన్‌రావు, వెంకటేశ్వర్లు తదితర ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏవీవీఎస్ నరసింహారావుకు ఘన సన్మానం



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ఇరిగేషన్ శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏవీవీఎస్ నరసింహారావును టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి పదవి బాధ్యతల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఇరిగేషన్ శాఖలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ ఇంజనీర్‌కు శాఖ ఉద్యోగులు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా చీఫ్ ఇంజనీర్ కూడా శాఖ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, శివ ప్రసాద్, నరేందర్, కేజియా రాణి, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## తల్లిదండ్రులు పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్



**మంచిర్యాల, 7, జూలై (ప్రజాజ్యోతి):** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజల్లో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 13న ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి తినిపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకున్న పిల్లలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు, గ్రామాల్లో నివసించే 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆశా కార్యకర్తల ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు తినిపిస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, కళాశాల విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషకాహార లోపం, రక్తహీనతతో బాధపడే పిల్లలు తరచుగా అలసటగా ఉండటం, శారీరక ఎదుగుదల, మానసిక అభివృద్ధిలో వెనుకబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని, ఇటువంటి పరిస్థితులకు నులిపురుగులు కూడా ఒక కారణమవుతాయని తెలిపారు. అందుకే నులిపురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు అర మాత్ర, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను పొడి చేసి ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక ఆల్బెండజోల్ మాత్రను నమిలి తినిపించాలని తెలిపారు. ఈ మాత్రలు పిల్లలు, పెద్దలకు కూడా సురక్షితమని స్పష్టం చేశారు. అయితే మాత్రలను పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోనే తినిపించాలని, ఇంటికి పంపిణీ చేయరాదని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని కోరారు. అదేవిధంగా కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా నులిపురుగుల సమస్యను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ అనిల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, రషీద్, ఆర్ఎస్ పద్మ, డీపీఓ శ్రీమతి ప్రశాంతి, సుమన్, సురేందర్, జిల్లాలోని ఆర్బీఎస్కే వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత శ్యామ ప్రసాద్ ముఖర్జీ

### బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, జూలై 6 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్యం అనంతరం కాశ్మీర్‌కు కల్పించిన ప్రత్యేక అధికారాలను వ్యతిరేకిస్తూ దేశ సమగ్రత కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహానేత డాక్టర్ అని బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.చెన్నూరు గాంధీ చౌక్‌లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్ నహీ చలేగా” అనే నినాదంతో కాశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రధానిపై దేశ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ కృషి చేశారని తెలిపారు.అనంతరం అనుమతి లేకుండా కాశ్మీర్‌లోకి ప్రవేశించిన ఆయన అప్పటి కాశ్మీర్ ప్రభుత్వం కుట్రలకు బలై ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు.ఆయన మరణంపై జరిగిన ఘటనపై విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు, ప్రతిపక్ష నాయకులు ఎన్నిసార్లు అప్పటి ప్రభుత్వాన్ని కోరినా, ఆ అంశంపై తగిన చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం 18వ వార్డు పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏతం శివకృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షఫీ యుద్దీన్, బీఎల్ఏ-1 జాడి తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, కొండపాక చారి, కేవీఎం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాణికరావు శంకర్, చెన్నూరు మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్, గడ్డం మల్లయ్య, అమీర్, శెట్టి రమేష్, అభిషేక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## “ ప్రజావాణి “ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో “ ప్రజావాణి “ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి సోమవారం అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామపంచాయతీ చందనాపూర్ గ్రామవాసులు తమ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 136 రేషన్ కార్డులు ఉన్నాయని, స్థానికంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన కడియాల పద్మ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆలస్యం జరిగిందని, ఇప్పుడు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం గంగారం గ్రామానికి చెందిన పాగిడి శోభ తాను ఏ ఎన్ ఎం, ఇంటర్, ఎం పి హెచ్ డబ్ల్యు అర్హత కలిగి ఉన్నానని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన కొలిపాక శ్రీనివాస్ తాము నివసిస్తున్న ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ ప్రాంతానికి చెందిన బాసపోయిన రవీంద్ర కుమార్ తాను మంచిర్యాల జిల్లాలోని గరిమెళ్ళ గ్రామంలో కొనుగోలు చేసిన భూమికి మ్యుటేషన్ ద్వారా పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం చందారం గ్రామానికి చెందిన రాచర్ల సంతోష్ తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణించారని, ఇదే అదనుగా కొందరు భూమిని అక్రమంగా ఆక్రమించి పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ లైబ్రరీ సైన్స్ విద్యార్థులు - నిరుద్యోగుల సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులలో జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో లైబ్రరీ అండ్ పోస్టులను ప్రత్యక్ష పద్ధతిన డి ఎస్ సి ద్వారా భర్తీ చేయాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 79 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమం

**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రం మంచిర్యాలలో ఉచిత రేబిస్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. అలాగే మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, 11 వ డివిజన్ కార్పొరేటర్ హరికృష్ణ, జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కలకు మొత్తం 32 రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మంచిర్యాల ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశువైద్యాధికారిణి డాక్టర్ శాంతి రేఖ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సోనియా, పశు వైద్య సహాయకులు గోవర్ధన్, గోపాలమిత్ర వేణు, స్థానిక పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మనుషుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని తెలిపారు. రైతులు, పశుపోషకులు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జంతువులకు సమయానికి టీకాలు వేయించడం, అనారోగ్యంతో ఉన్న జంతువులను వేరుగా



ఉంచడం, పాలు మరియు మాంసాన్ని పరిశుభ్రంగా నిర్వహించడం, చనిపోయిన జంతువులను శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం, అలాగే అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రత్యేకంగా రేబిస్ వ్యాధి 100 శాతం నివారించదగినదని పేర్కొంటూ, కుక్కలు మరియు పిల్లులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించడం ద్వారా కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. చివరగా, ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా "ఆరోగ్యకరమైన జంతువులు ఆరోగ్యకరమైన మనుషులు ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలకు బీసీ ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘీభావం

**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత నెల (జూన్) 30, 2026 నుండి ఇల్లందు జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు సోమవారం సంఘీభావం తెలిపారు. సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్లపురి రమేష్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా బీసీ, ఓబీసీ సంక్షేమ సంఘం నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొంటున్న అధికారులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. సింగరేణి అధికారుల పీఆర్పీ ని యాజమాన్యం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు పులి పూర్ణచంద్రరావు, జేకే--5 ఓసీ మేనేజర్, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల యాదగిరి, ఏరియా కార్యదర్శి



బండారు కోట సాంబయ్యతో పాటు అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో బీసీ ఉద్యోగులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. అలగేర్ కొత్తగూడెం ఏరియా బీసీ అండ్ ఓబీసీ సంఘం నాయకులు సంఘీభావం తెలుపుతూ మన న్యాయమైన డిమాండ్లు పే అప్ గ్రేడేషన్ పీఆర్పీ చెల్లింపుకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సింగరేణి బీసీ అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## "గో టు విలేజ్" కార్యక్రమానికి పిలుపు.

**జన్నారం,జులై6(ప్రజాజ్యోతి)** ఎమ్మార్పీఎస్32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "గో టు విలేజ్" కార్యక్రమాన్ని చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్ణయించారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కొండపూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామానికి వెళ్లి మందకృష్ణ మాదిగ సందేశాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాదిగ పల్లెల్లో చదువు మధ్యలో ఆపేసిన యువతీ యువకులను గుర్తించి, వారికి గైడెన్స్ ఇచ్చి చదివించాలన్నారు.ఎస్సీ వర్గీకరణ ఫలాలు ప్రజలకు అందేలా చూడాలని, వృద్ధులు,




వితంతువులు, వికలాంగుల పెన్షన్ల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, జెండాలు లేని చోట్ల నూతన జెండాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి మల్లేశం మాదిగ, జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, చిప్పకుర్తి సతీష్ మాదిగ, ప్రభుదాస్ మాదిగ, జంగం రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనకు ప్రాధాన్యం-చట్టపరిధిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణ స్పందన చూపుతూ, చట్టపరిధిలోనే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆయన నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను శ్రద్ధగా విన్న కమిషనర్, సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదులను చట్టపరిధిలో వేగంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా సివిల్ స్వభావం కలిగి ఉంటాయని, అలాంటి వివాదాలను సంబంధిత న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవడమే శాశ్వతమైన, చట్టబద్ధమైన మార్గమని చెప్పారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు, గొడవలకు పాల్పడరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వివాదాలు లేదా ఇతర సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాపిడ్ ఫీవర్ సర్వేలో 73 మందికి వైద్య పరీక్షలు



**ఆసిఫాబాద్ జులై 6 ప్రజా జ్యోతి** రాపిడ్ ఫీవర్ సర్వే కార్యక్రమంలో భాగంగావాంకిడి మండలం లోని చిచ్పల్లి ఉపకేంద్ర పరిధిలోని చౌపన్‌గూడ, ఎస్ఎల్సీ, ఏహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలతో పాటు ఖానాపూర్ గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, బోదకాలు (ఫైలేరియా), మెదడు వాపు వంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 73 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, ఇద్దరిలో జ్వర లక్షణాలు గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఏఎన్ఎం గొడుబాయి, ఆశా కార్యకర్త జంగుబాయి పాల్గొన్నారు.

# వందలాది మందితో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మించడం చాలా గొప్ప విషయము

## జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఉదారి చంద్రమోహన్

### అంగరంగ వైభవంగా మంచిర్యాల జిల్లా "దొడ్డి కొమరయ్య" సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కర



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల జిల్లా " దొడ్డి కొమరయ్య" సినిమా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐ.బి.లోని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహం దగ్గర మంచిర్యాల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ చంద్రమోహన్, జిల్లా గౌరవ సలహాదారులు చొప్పదండి శ్రీనివాస్, చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ ,కో చెర్మన్ ""భైర మల్లేశం"" ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. అక్కడినుంచి ర్యాలీగా సభ వేదిక అయిన వివేక వర్ధిని డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి ఆటపాటలతో చేరుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు మంచిర్యాల జిల్లా నుంఛి దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలోకి సహనిర్మాతలుగా వచ్చిన వారందరికీ ప్రశంస పత్రం ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ మాట్లాడుతూ, వందలాది మందితో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మించడం చాలా గొప్ప విషయమని అన్నారు. జిల్లా గౌరవ సలహాదారులు చొప్పదండి శ్రీనివాస్ మాట్లాడుతూ, సృష్టిలో కొన్ని పనులను చేయించుకోవడం కోసం సృష్టి ఒక వ్యక్తిని ఎంచుకొని ఆ వ్యక్తి ద్వారా ఆ పనులను చేయిస్తుందని అందులో భాగంగానే సృష్టి సేనాపతిని సెలెక్ట్ చేసుకుని ఈ గొప్ప కార్యాన్ని తనతో చేయిస్తుందన్నారు. జిల్లా చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ జిల్లా కో-చెర్మన్ భైర మల్లేశం"" లు మాట్లాడుతూ సేనాపతి కష్టం గురించి ఎంత మాట్లాడిన తక్కువే అని, ఏది ఏమైనా మేమంతా సేనాపతికి అండగా నిలబడతామని అన్నారు. చిత్ర దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ, తెలంగాణలో తెలంగాణ ఫిలిం ఇండస్ట్రీ ని స్థాపించడం కోసమే వెయ్యి మందితో దొడ్డి కొమరయ్య సినిమాని నిర్మిస్తున్నానని తద్వారా ఇక కంటిన్యూగా 1000 మందితో చిత్రాలను నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా సహనిర్మాతలు దాసరి జయ గౌరి, కోద్దని సత్తయ్య, జట్టిబాబు, సేగం వర్షిని, ఎరగతి వైష్ణవి, గంగమ్మ, దుర్గం దీపిక, కోద్ర రాజా గౌడ్, పాలే సంతోష్, కుమారస్వామి మిట్టపల్లి, మదనమ్మ, నిరోష తోకల, మనీషా దేవల్ల, దేశ బోయిన లక్ష్మణ్, సేగం రాకేష్, బి రవీంద్ర కుమార్, కొరగంటి వెంకటేశ్వరి, జిల్లా గౌరవ అధ్యక్షులు భీమ మల్లేష్, దేవల్ల విశిష్ట శర్మ, కిన్నర్ల సాంబయ్య, జగిత్యాల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాత సంకూరి శంకర్ పెద్దపల్లి జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్, సహనిర్మాత బత్తుల శంకర్ సహనిర్మాతలు జనగామ రవి బూడిద లావణ్య,దేవ భారతి, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ కో చైర్మన్, సహనిర్మాత సేగం కమలమ్మ, సహ నిర్మాతలు ఎరగతి నరసింహులు, వెంకటేష్, రామగుండం నియోజకవర్గ దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాతలు గంటి శంకరయ్య పటేల్, కాసర్ల రాజిరెడ్డి, సాయిరి సాంబయ్య, గోప గోని మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఓవర్‌మెన్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

## గుర్తింపు కార్మిక సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా

### గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యాజమాన్యానికి వినతిపత్రం



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణిలో ఓవర్‌మెన్ ఖాళీలను వెంటనే భర్తీ చేసి, అర్హులైన సీనియర్ మైనింగ్ సర్దార్లకు క్యాడర్ స్కీం ప్రకారం తక్షణమే ఓవర్‌మెన్ గ్రేడ్--బి ప్రమోషన్లు కల్పించాలని శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా డిమాండ్ చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిలుపులో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్కే బాజీ సైదా మాట్లాడుతూ, 2016 మరియు 2017 బ్యాచ్‌లకు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్లు క్యాడర్ స్కీం ప్రకారం మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసి ఓవర్‌మెన్ గ్రేడ్--బి హోదాకు అర్హత సాధించినప్పటికీ, "ఖాళీలు లేవు" అనే కారణంతో వారి ప్రమోషన్లను యాజమాన్యం అనవసరంగా నిలిపివేస్తోందని విమర్శించారు. అదే సమయంలో ఓవర్‌మెన్ హోదా కల్పించకుండా సీనియర్ మైనింగ్ సర్దార్లతోనే ఓవర్‌మెన్ విధులు నిర్వహింప చేస్తున్నారని, దీనివల్ల సంస్థలో వాస్తవ అవసరాలు మరియు ఖాళీలు కనిపించకుండా పోతున్నాయని ఆయన పేర్కొన్నారు. పోస్టులను కృత్రిమంగా తగ్గించి చూపడం వల్ల అర్హులైన ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు దాదాపు మూడు సంవత్సరాలుగా నిలిచిపోయాయని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే స్పందించి క్యాడర్ స్కీం ప్రకారం గ్రేడ్--బి ప్రమోషన్లు కల్పించాలని, అప్పటి వరకు సీనియర్ మైనింగ్ సర్దార్లకు ఓవర్‌మెన్ విధులు అప్పగించరాదని, సంస్థలో ఖాళీల భర్తీకి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 22వ తేదీ మొదటి షిఫ్ట్ నుంచి సీనియర్ మైనింగ్ సర్దార్లు కంపెనీ జారీ చేసిన ఆఫీస్ ఆర్డర్ ప్రకారం మైనింగ్ సర్దార్ విధులు మాత్రమే నిర్వహిస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వరరావు, బ్రాంచ్ మైనింగ్ స్టాఫ్ అధ్యక్షులు అడ్డు శ్రీనివాస్, నాయకులు గొర్రె నరసయ్య, శెట్టి శంకరయ్య, క్రాంతి, అఖిల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** కేంద్రంలో సహకార మంత్రిత్వశాఖ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హైస్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీమతి రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ సహకార యూనియన్ తరఫున ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగ నారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సహకార భావన, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార డొమైన్ ఎక్స్‌పర్ట్ మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోలకు సహకరించాలి

## నిర్లక్ష్యం వహించిన 6 మంది వీఏవోల సస్పెన్షన్



**ఆసిఫాబాద్ జులై 6 ప్రజా జ్యోతి** జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం గా పూర్తి చేసేందుకు గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తరావు ఆదేశించారు.సోమవారం ఆయన ఒక ప్రకటన విడు దల చేస్తూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌వోలు చేస్తున్న ఇంటిం టి సర్వే, ఓటరు వివరాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు పనుల్లో వీఏవోలు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వ యంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో, పారదర్శకంగా పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు కాగజ్‌నగర్ మండలంలోని 6 గ్రామాలకు చెందిన వీఏవోలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందన్నారు.

**స్పెండ్ అయిన వీఏవోలు:**

ముర్రడి రాజేశ్వర్ - వంజరి గ్రామం బిక్కుమై దేవన్ - మోసం గ్రామం పోతు బీములు - కొయ్యగూడ గ్రామం గిరి - కొయ్యగూడ గ్రామం సోగాల శ్రీనివాస్ - అంకుసాపూర్ గ్రామం అలకం అత్రం - గొంది గ్రామం స్పెన్షన్ ఉత్తర్వుల ప్రతులను జిల్లా కలెక్టర్, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మరియు సంబంధిత అధికారులకు పంపినట్లు దత్తరావు తెలిపారు

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సోమవారం సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించామని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను ఓటర్లు పూర్తి చేసిన తర్వాత తిరిగి సేకరించి సంబంధిత బీఎల్ఓ యాప్ ద్వారా డిజిటైజేషన్ చేపట్టాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాల నమోదు కోసం వాలంటీర్ల సహాయాన్ని వినియోగించుకోవాలని, డిజిటైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జూలై 20 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. డిజిటైజేషన్ పూర్తైన అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. అలాగే 6.8 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పైకాజీ నగర్‌కు ఊరట.. డ్రైనేజీ సమస్యకు చెక్...







సర్పంచ్ పోచయ్య, పంచాయతీ బృందానికి కాలనీవాసుల కృతజ్ఞతలు




**ఆసిఫాబాద్, జూలై 6 ప్రజా జ్యోతి** పైకాజీ నగర్ పరిధిలోని ఆర్టీసీ డిపో వెనుక ఉన్న మున్సిపల్ హాస్పిటల్ లైన్‌లో చాలా కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజీ నీటి నిల్వ సమస్యకు రాజంపేట గ్రామపంచాయతీ పరిష్కారం చూపింది. రోడ్డుపై నిలిచిపోయిన మురికినీటిని పూర్తిగా తొలగించి, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారిని పునరుద్ధరించింది. డ్రైనేజీ నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో రోడ్డు బురదమయంగా మారి ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిల్వ నీటి కారణంగా దోమల వ్యాప్తి, అంటువ్యాధుల ప్రమాదం కూడా నెలకొంది. సమస్యపై స్పందించిన రాజంపేట గ్రామపంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ అడ్డంకులను తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం రోడ్డుపై నిలిచిన మురికినీటిని తొలగించి, ఇరువైపులా మట్టి వేసి రహదారిని వినియోగానికి అనుకూలంగా తీర్చిదిద్దారు. పనులు పూర్తైన అనంతరం సర్పంచ్ బుర్స పోచయ్య, వార్డు సభ్యుల జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ కాలనీవాసులతో కలిసి పనులను పరిశీలించారు. ఎన్నాళ్లుగానో వేధిస్తున్న సమస్యను త్వరితగతిన పరిష్కరించిన రాజంపేట గ్రామపంచాయతీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బుర్స పోచయ్య, గులాం జావిద్, కార్యదర్శి సాయి కృష్ణతో పాటు పంచాయతీ సిబ్బంది సేవలను స్థానికులు అభినందించారు.

## క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం

19, 9వ వార్డుల్లో మున్సిపల్ చర్యలు



**ఆసిఫాబాద్ జూలై 6 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టింది. 19వ వార్డులో విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు తాకుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం దృష్టికి రాగానే సోమవారం మున్సిపల్ సిబ్బంది వెంటనే స్పందించి ఆ చెట్లను తొలగించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊరట చెందారు. అదేవిధంగా 9వ వార్డులో అంతర్గత రోడ్లు వర్షాలకు బురదమయంగా మారడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్, కమిషనర్ అంజయ్య కౌన్సిలర్లతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. రోడ్లపై బురద లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాలం బిన్ అహ్మద్, నాగు బాయి, బీఆర్ఎస్ నాయకులు సాయి శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 10న విద్యాసంస్థల బంద్

విజయవంతం చేయండి

వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)** ఈనెల 10న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పాటించ నున్నట్లు వామపక్ష సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశ నిర్వహించి బంద్ వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మడా వి గణేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఇషాంత్, మాస్ లైన్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్, సమావేశ నిర్దేశించి మాట్లాడు తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 న కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు, సకాలంలో పుస్తకాలు అందించాలని, ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, యూనివర్సిటీలలో మిస్ బకాయిలు రద్దు చేయాలని, నర్సింగ్ విద్యార్థి నులకు ఉచితంగా హాస్టల్ సౌ కర్యం కల్పించాలని, ఇంజనీ రింగ్ విద్యలో డొనేషన్స్ వసూలు చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో బందుకు పిలుపు నివ్వడం జరిగింది అని తెలిపారు. ఈ బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు మారుతి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఆదిత్య, మాస్ లైన్ పి డి ఎస్ యు నాయకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీడబ్ల్యూఏ--12 వేతన ఒప్పందంపై అనిశ్చితి.. బొగ్గు కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళన పై " ప్రజా జ్యోతి " లో ప్రత్యేక కథనం......!!

**జేబీసీసీఐ--12 తక్షణ ఏర్పాటు కోరుతున్న కార్మికులు**
**వేతన సవరణల ఆలస్యం వల్ల భారీ ఆర్థిక నష్టం భయం**
**జాతీయ సంఘాలు, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి**
**ఎన్‌సీడబ్ల్యూఏ-12 వేతన ఒప్పందంపై దేశ వ్యాప్త ఆందోళన తప్పదా..?**




**మంచిర్యాల, జూలై 6 (ప్రజాజ్యోతి):**దేశవ్యాప్తంగా బొగ్గు గనుల కార్మికులకు అత్యంత కీలకమైన 12వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ--12) అమలుపై నెలకొన్న అనిశ్చితి కార్మిక వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ఈ ఎన్‌సీడబ్ల్యూఏ--12 వేతన ఒప్పందంపై దేశ వ్యాప్త ఆందోళన తప్పదా ..? ...అనివార్యమా ..? అనే పరిస్తితులు కనిపిస్తున్నాయి .ఇప్పటికే బొగ్గు కార్మికుల 11వ వేతన ఒప్పందం ఈ ఏడాది 2026, జూన్ 30 తో ముగియగా, కొత్తగా అమలులోకి రావాల్సిన 12వ వేతన ఒప్పందం జూలై 1, 2026 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఈ ప్రక్రియకు సంబంధించి కీలకమైన జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ--12) ఏర్పాటు కాకపోవడం కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతోంది. సాధారణంగా కొత్త వేతన ఒప్పందం అమలుకు కనీసం ఆరు నెలల ముందే కోల్ ఇండియా యాజమాన్యం, అనుబంధ సంస్థలు, కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే ఈసారి ఆ ప్రక్రియ ఆలస్యమవడం వెనుక పలు కారణాలు కనిపిస్తున్నాయి. ట్రేడ్ యూనియన్ల ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం ప్రస్తుతం కలకత్తా హైకోర్టులో పెండింగ్‌లో ఉండడం, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త లేబర్ కోడ్లపై స్పష్టత లేకపోవడం ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. బొగ్గు పరిశ్రమలో వేతన ఒప్పందాలు కేవలం జీతాల పెంపుకే పరిమితం కావు. కార్మికుల ప్రాథమిక వేతనాలు, డీఏ, అలవెన్సులు, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇతర సేవా నిబంధనలు కూడా ఈ ఒప్పందంలో భాగంగా ఉంటాయి. దీంతో లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు ఈ వేతన ఒప్పందంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా పరిధిలో లక్షలాది మంది కార్మికులతో పాటు తెలంగాణలోని సింగరేణి కార్మికులు కూడా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు సింగరేణిలో వేతన ఒప్పందాల సాధన కోసం భారీ పోరాటాలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో ఒక రోజు నుంచి 44 రోజుల వరకు సమ్మెలు కూడా జరిగిన చరిత్ర ఉన్నాది. అప్పట్లో లక్షకు పైగా కార్మికులు పోరాటాల్లో పాల్గొని జీత నష్టాన్ని భరించినప్పటికీ, భవిష్యత్ ప్రయోజనాల కోసం వెనుకడుగు వేయలేదు. అయితే ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఒకప్పుడు లక్షకు పైగా ఉన్న సింగరేణి కార్మికుల సంఖ్య ప్రస్తుతం సుమారు 49 వేల వరకు తగ్గింది. మొత్తం దేశ వ్యాప్తంగా 3 లక్షల లోపు గని కార్మికులు ఈ ఎన్‌సీడబ్ల్యూఏ--12 వేతన ఒప్పందంపై ఆశగా ఎదురు చేస్తున్నారు . పరిశీలకులు ఒక ముఖ్య విషయాన్ని ఇక్కడ పరిగణ లోకి తీసుకుంటున్నారు . నేటి కొత్త తరానికి చెందిన సింగరేణి ఉద్యోగుల్లో చాలామందికి గత కార్మిక ఉద్యమాల చరిత్ర, పోరాట స్ఫూర్తి, సంఘటిత శక్తి గురించి పెద్దగా అవగాహన లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగ భద్రత, క్రమశిక్షణా చర్యల భయంతో కొంతమంది సమ్మెలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందని కూడా కార్మిక వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇక ఈసారి వేతన ఒప్పందం ఆలస్యం కావడం వల్ల కార్మికులకు ఆర్థికపరంగా కూడా నష్టం జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. సాధారణంగా వేతన ఒప్పందం అమలు తేదీకి కాకుండా, యాజమాన్యం--సంఘాల మధ్య తుది ఒప్పందం కుదిరిన తేదీ నుంచి కొన్ని అంశాలు అమలులోకి వచ్చే పరిస్థితులు గతంలో కనిపించాయి. దీంతో బేసిక్ వేతనం తప్ప ఇతర అలవెన్సులు, ప్రయోజనాల్లో కార్మికులు వేలాది రూపాయల వరకు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అంశంలో ప్రధాన కార్మిక సంఘాలైన ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్ వంటి సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుబంధంగా ఉన్న బీఎంఎస్ మరింత చురుకైన పాత్ర పోషించాలని కార్మికులు కోరుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ కోడ్ల అమలు తర్వాత కార్మిక రంగంలో అనేక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త కోడ్ల అమలుకు ముందు వేతన ఒప్పందం జరుగుతుందా..? లేక కోడ్ల అమలు తర్వాత కొత్త నిబంధనల ప్రకారం మార్పులు చోటుచేసుకుంటాయా..? అనే సందేహాలు కూడా కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా యాజమాన్యం, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు సమన్వయంతో వ్యవహరించి జేబీసీసీఐ--12ను తక్షణమే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పరిశ్రమలో అసంతృప్తి పెరిగి, భవిష్యత్‌లో పారిశ్రామిక శాంతిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు బొగ్గు కార్మికులందరి మదిలో ఒక్కటే ప్రశ్న వినిపిస్తోంది... “12వ వేతన ఒప్పందం ఎప్పుడు అమలవుతుంది..? మా వేతనాలు ఎప్పుడు పెరుగుతాయి. ” ఈ ప్రశ్నలకు సమాధానం మాత్రం ప్రస్తుతం మిలియన్ డాలర్ల ప్రశ్నలు గానే మారాయి

## అర్హులందరికీ ఓటు హక్కే లక్ష్యం..

**సర్ పనుల్లో వైస్ చైర్మన్ అహ్మద్ చురుకుగా**

**ఆసిఫాబాద్ జులై 6 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వైస్ చైర్మన్ అహ్మద్ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు.సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి అర్హ ఓటరు జాబితాకు దూరం కాకుండా అధికారులు నిబంధనల మేరకు పని చేయాలని సూచిస్తున్నారు. ప్రజలు కూడా సర్ కార్యక్రమానికి సహకరించి అవసరమైన పత్రాలను సమర్పించి



తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఖానాపూర్ తహసిల్ కార్యాలయంలో ప్రజావాణి



**ఖానాపూర్ జూలై 6( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవిష్ మిశ్రా ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండలాల వారిగా ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు వీలుగా ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి అధికారులు తాసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రాథోడ్ రాధా లు నిర్వహించారు ఈ ప్రాంతానికి సంబంధించిన ఆర్జీలు జిల్లా కేంద్రంలో సమర్పించినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు ఈ మండలానికి చేర్చి ఆరా తీసే దిశలో తాసిల్దార్ సుజాతరెడ్డి ఎంపీడీవో రాథోడ్ రాదా సూపర్డెంట్ పరాంకుశం నరసింహ స్వామి ఐసిడిఎస్ సూపర్వై జర్లు ప్రేమల రాధలతోపాటు తదితరులు కలెక్టరేట్లో ప్రజావాణి జరిగేంతవరకు వీక్షించారు

## గ్రామాలను పరిరక్షించేది ఆంజనేయుడే

**పంచముఖ హనుమాన్ ఆలయంలో 8వ మాసోత్సవం**

**పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ వెల్లడి**



**ఖానాపూర్ జూలై 6 (ప్రజా జ్యోతి)** కలియుగ ఆరాధ్య దైవం గ్రామాలను సంరక్షరించేది ఆయురారోగ్యలు కల్పించేది ఆంజ నేయుడే నని పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో నూత నంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి జన్మ నక్షత్రంపూర్వా భద్ర నక్షత్రం సందర్భంగా సోమ వారం 8వ మాసోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అర్చకులు తిరునగరి నందకిషోరాచార్య ఉదయం స్వామివారి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు నిమ్మగడ్డ సందీప్శర్మ ఆధ్వర్యంలో హోమ కార్యక్రమం జరిగింది ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంక టేశ్వర్లు తోట హనుమంతు గోదావరి ఎడ్ల రాజేశ్వర్ లక్ష్మి గట్టు రాజేశ్వర్ లహరి జోగు రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ గన్నాయి కృష్ణ సింగు ప్రవీణ్, లక్ష్మీనారాయణ రాజుదేవ్ లక్ష్మీనారాయణ సీనియర్ జర్నలిస్ట్ మంత్రరాజ్యం దేవేందర్ తదితరులు పాల్గొ న్నారు ఆలయం ప్రతిష్టించిన మాసం నుంచి 12 మాసాల వరకు మాసొస్తవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పండితులు సందీప్ శర్మ తెలిపారు సంకటయోచన పంచముఖ హనుమాన్ ఆలయ ప్రతిష్ట ప్రారంభం నుంచి ప్రతిమాసంలొ మాసోత్సవ కార్యక్రమ ం సంవత్సరం పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఇందులో భాగంగా నిర్వహించే హోమాలల వల్ల గ్రామ శాంతి సౌ భాగ్యాలతో పాటు అరిష్టాలు తొలుగుతాయని అన్నారు అనంత రం తీర్థ ప్రసాదాలు భక్తాదుల స్వీకరించారు ఈ సందర్భంగా ఆ లయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## ఇన్‌చార్జి ఏపీఎంగా గొడుగు లింగమయ్య బాధ్యతల స్వీకరణ



**నేరడిగొండ జూలై 06 (ప్రజాజ్యోతి):** భవిత మండల సమాఖ్య నేరడిగొండ ఇన్‌చార్జి ఏపీఎంగా గొడుగు లింగమయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీఎంగా విధులు నిర్వహించిన లీలారాణి ఆదిలాబాద్ హెడ్ ఆఫీస్‌లో నాన్‌ఫార్మ్ ఏపీఎంగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో లింగమయ్య ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గొడుగు లింగమయ్య మాట్లాడుతూ.. తనకు అప్పగించిన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. మండలంలోని మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, భవిత కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇదే క్రమంలో, ఇక్కడి నుంచి బదిలీపై వెళ్తున్న లీలారాణి మండల సమాఖ్యకు అందించిన సేవలను సహోద్యోగులు కొనియాడారు. ఆమె నూతన బాధ్యతల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా 'ఎస్ఐఆర్' ఎన్యుమరేషన్ పూర్తి చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికా రి సుదర్శన్ రెడ్డీ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను గడువు లోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్యుమరే షన్ ఫారాల పంపిణీ, డేటా డిజిటలైజేషన్ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మాత్రమే నిబంధనల ప్రకారం ఇంటింటికీ వెళ్లి ఈ ఫారాలను పంపిణీ చేయాలని స్పష్టం చే శారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు గానీ, ఇతర వ్యక్తు లకు గానీ ఫారాలు పంపిణీ చే సే అధికారం లేదని తేల్చి చెప్పారు. ప్రజల్లో ఎస్ఐఆర్ ప్రక్రి యపై అవగాహన పెంచేందుకు మీడియా, సామాజిక మా ధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజల సందేహాలను నివృత్తి చేయ డానికి తక్షణమే అదనపు హె ల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చే యాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ జిల్లాలో ఎన్యుమ రేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని వెల్లడించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పకుం డా పాటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రి యను సజావుగా సాగిస్తున్నా మని, ఫారాల డిజిటలైజేషన్ ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అద నపు కలెక్టర్ చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఓఏఐ రిలే నిరాహార దీక్షలు 8వ రోజు

శ్రీరాంపూర్ ఏరియాలో శాంతియుతంగా కొనసాగిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష



**మంచిర్యాల, 6, జూలై (ప్రజాజ్యోతి):** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కార సాధనలో భాగంగా సింగరేణి అధికారుల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీఎంఓఏఐ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో సోమవారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న అధికారులకు పలువురు నాయకులు, సంఘాల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) సాయిబాబా దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అలాగే బీజేపీ నేత వేరబెల్లి రఘునాథ్ రావు ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ శ్రేణులు మద్దతు ప్రకటించగా, సింగరేణి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ సంఘీభావాన్ని తెలియజేశారు. సోమవారం జరిగిన ఈ రిలే నిరాహార దీక్షలో కిరణ్ కుమార్ (డిప్యూటీ మేనేజర్ ఐకే ఓసీ), జగదీష్ (డిప్యూటీ మేనేజర్ ఆర్కే-7), శశికుమార్ (అండర్ మేనేజర్ ఎస్ఆర్పీ-1), రవితేజ (అండర్ మేనేజర్ ఐకే-1ఏ), హరీష్ (ఏఈ) తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీరాంపూర్ అధ్యక్షుడు లక్కాకుల మహేష్, జనరల్ సెక్రటరీ మల్లయ్య, జాయింట్ సెక్రటరీ భీమన్న, ట్రెజరర్ పద్మతో పాటు పెద్ద సంఖ్యలో ఏరియా అధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. యాజమాన్యం వెంటనే అధికారుల డిమాండ్లపై స్పందించాలని నినాదాలు చేశారు. పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ చెల్లింపులతో పాటు ఇతర డిమాండ్లపై యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. జూలై 13 వరకు జరిగే రిలే నిరాహార దీక్షల్లో పెద్ద సంఖ్యలో అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతిరోజూ ఏరియా అధికారులు దీక్షలకు సంఘీభావం తెలియజేయాలని కోరారు.

## ఆదివాసి గ్రామాల ప్రగతికి బాట: ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ

-మండల కన్వీనర్ గాజుల పోతన్న



**సోనాల, జులై 06 (ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలో ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయటానికి మారుమూల గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. మారుమూల గ్రామాలైన ఆదివాసి గుడాల యందు ఓటరు సవరణ జాబితా ప్రక్రియలో పాల్గొన్న సోనాల మండల అధ్యక్షుడు గాజుల పోతన్న . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కస్రే పోతున్న. చింతల్ బోరి సర్పంచ్ మాజీ రాందాస్. అమృత రావు పాటిల్. కాదర్ల శ్రీనివాస్. మరియు కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు మరియు బిఎల్ఓ లు ఓటరు జాబితా సవరణలో వేగవంతం పెంచాలని. అర్హులైన ఓటర్ను జాబితాలో చేర్చాలని. మారుమూల ఆదివాసి గూడాలలో ఓటు ప్రాధాన్యతో పాటు వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని కోరడం జరిగింది. సమయము సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది. అదేవిధంగా మారుమూల గ్రామాలైన మహాదుగూడ. కేశవ్ గూడ. నాగు గూడ. జైతు గూడా. మరియు చింతల్ బోరి గ్రామాలలో పిఎస్ 235. 238. 239 పోలింగ్ బూతుల యందు దాదాపు 75 శాతం కార్యక్రమము అయినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా స్థానిక రెవెన్యూ అధికారులు ప్రతిరోజు ఆదివాసి గుడాలలో పర్యవేక్షణ ఉంటే కొంత మెరుగైన ఫలితాలు వస్తాయని, దయచేసి మా విన్నపాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల పోతన్న విన్నవించడం జరిగింది.

# పశువుల ఆరోగ్య పరిరక్షణకే ఉచిత టీకాలు డాక్టర్ రాథోడ్ జీవన్

**నేరడిగొండ, జూలై 6 ( ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు, కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు పశువులకు, మూగజీవాలకు ఉచితంగా టీకాలు వేశారు. పశువైద్యాధికారి జీవన్ ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ పాల్గొని మాట్లాడుతూ.. పశువులను ప్రాణాంతక అంటువ్యాధుల నుండి రక్షించేందుకు వ్యాక్సిన్లు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రతి పశుపోషకుడు తమ పశువులకు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఇటువంటి ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాలు పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, పాల ఉత్పత్తి పెరగడానికి, తద్వారా పశుసంపద అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, స్థానిక పశుపోషకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉద్యమకారుల గర్జన మొదలైంది... హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదు...

## టి యు వి రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ

**మంచిర్యాల ప్రతినిధి జులై 6 ప్రజా జ్యోతి** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక తీర్మానం మంచిర్యాల చేసింది సోమవారం:తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, గౌరవం, సంక్షేమ సాధనే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టి యు వి) ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశం సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తాపీ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోగర్ల రాజేశం ఆధ్వర్యంలో, ఉద్యోగ--ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాసాడి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల వేదిక వ్యవస్థాపక చైర్మన్ నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, కన్నీళ్లు, పోరాటాల ఫలితమని, అలాంటి మహోన్నత త్యాగాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ నైతిక బాధ్యత అని అన్నారు. "తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల త్యాగాల పునాదులపై నిర్మితమైంది... ఆ త్యాగాలను గౌరవించడం ప్రభుత్వ ధర్మం.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, రైతులు, కళాకారులు, మేధావులు అనేక కష్టనష్టాలను భరించి, జైలు శిక్షలు అనుభవించి, లాఠీ దెబ్బలు తిని, ఉద్యోగాలు కోల్పోయి, కొందరు ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమకారులను విస్మరించడం తెలంగాణ చరిత్రను అవమానించినట్లేనని పేర్కొన్నారు రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా వేలాది మంది నిజమైన ఉద్యమకారులు ప్రభుత్వ గుర్తింపుకు, సంక్షేమ పథకాలకు దూరంగా ఉండటం దురదృష్టకరమన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడిని పారదర్శకంగా గుర్తించి వారికి గౌరవం, గుర్తింపు, సంక్షేమం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఉద్యమకారులను గౌరవించడం అంటే తెలంగాణ ఆత్మను గౌరవించినట్లే. "తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులపై నమోదైన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, అమరవీరుల కుటుంబాలకు సంపూర్ణ భరోసా కల్పించాలని, ఉద్యమకారుల సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం అవుతుందని, రాజకీయ పార్టీలు, కులాలు, వర్గాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు వేదికలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల వేదిక ప్రధాన డిమాండ్లు... తెలంగాణ ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించాలి.నెలకు రూ.50 వేల గౌరవ పెన్షన్ మంజూరు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి. నాలుగు గదుల గృహాలను నిర్మించి ఇవ్వాలి. ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి. ఉద్యమకారుల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేయాలి. ప్రతి ఉద్యమకారుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మరొకరికి ప్రైవేట్ ఉద్యోగం కల్పించాలి. ఉద్యమకారుల సంక్షేమానికి రూ.10,000 కోట్ల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి.ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, జూన్ 2 తేదీల్లో ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా సన్మానించాలి. "ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల వేదిక పోరాటం ఆగదు... రాజీలేని ఉద్యమం కొనసాగుతుంది." అని నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కిషన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కేశెట్టి సంతోష్ కుమార్ (అభినవ), పల్లె భూమేష్, మహిళా విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు అత్తిలి సరోజ, రాష్ట్ర కార్యదర్శి బోప్ప అర్జయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల ధర్మేందర్, జిల్లా కార్యదర్శి తుంగపెల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు మద్దిబోయిన అర్జున్, కమ్మరి లింగయ్య, రాజేందర్,రాజేష్, అచ్చే భాగ్యలక్ష్మి, జిల్లా నాయకులు దొమ్మటి సత్తయ్య, చేను తిరుపతి, సోహెల్ ఖాన్, బండ రమేష్, నిరంజన్ రావు, సత్యనారాయణ, ఎలిగేటి శ్రీనివాస్ అలాగే మహిళా నాయకురాళ్లు బండి పద్మ, బొద్దు రాజ్యలక్ష్మి, గొలుసుల వినోద, మేడి భూదేవి, బూట్ల వెంకటలక్ష్మి, మడావి పార్వతి పాల్గొన్నారు.సభలో కళాకారుల బృందం సభ్యులు తోటపల్లి రాజేశ్వర్, ఎనగందుల రాములు, రామగిరి శ్రీకాంత్, మర్రికొండ కృష్ణ, లింగంపల్లి రాములు, సామెరి రాజన్న, తుమ్మేటి లచ్చయ్య, రాంటెంకి ప్రభాకర్, అల్లూరి మల్లయ్య, సామల వెంకటి, రాంటెంకి హరికృష్ణ, ఎలుముల వెంకటి తెలంగాణ ఉద్యమ గీతాలతో సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు,ఉద్యమకారులు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సంకల్పించారు.



## అంతర్జాతీయ వరల్డ్ కప్ కు ఎంపికైన శైనీశ్రీకి సన్మానం

### రూ.11,500 ఆర్థిక సహాయం అందజేసిన సెంటర్ కమిటీ

**ఆసిఫాబాద్ జులై 6 ప్రజా జ్యోతి** ఇంటర్నేషనల్ సాఫ్ట్ బేస్‌బాల్ వరల్డ్ కప్ ఎంపికకు సిద్ధమవుతున్న జిల్లా క్రీడాకారిణి దుర్గం శైనీశ్రీని సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.11,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో జరిగిన కార్యక్రమంలో సెంటర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "పే బ్యాక్ టూ సొసైటీ "స్ఫూర్తితో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు.అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు శైనీశ్రీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో



సెంటర్ కమిటీ అధ్యక్షులు మసాజ్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రశాంత్, లుంబిని దీక్ష భూమి అధ్యక్షులు తుకారం, గౌరవ అధ్యక్షులు పెరుగు ఆత్మరామ్, ఉపాధ్యక్షులు చల్లూర్కార్ వామన్, దొంగ్రీ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్ జాడీ వినోద్, కోబ్రగడె కిషోర్, సలహాదారు దుర్గం శ్యాంరావు, ప్రచార కార్యదర్శి లోహెజీ, జై భీమ్ సేన సభ్యులు జాడీ అశోక్, కోచ్ దుర్గం దేవేందర్, డీవైఎఫ్ఐ నాయకుడు తికనంద్, చంద్రీ పెంటయ్య, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు..వందనం




**బోథ్, జులై 6 (ప్రజా జ్యోతి)** మండలంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలో వైన్ షాపుకు దారి అనే సూచిక బోర్డును సోమవారం బోథ్ ఈవో జాదవ్ అశోక్ కుమార్ పారిశుద్ధ కార్మికుల చేత తొలగింపజేశారు. ఆదివారం దేవాలయానికి కాదు దారుకు దారి శీర్షిక తో ప్రజా జ్యోతిలో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు తొలగింపు చేశారు. ఒకవైపు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సమీపం ఉండడంతో పాటుగా మరోవైపు రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ దేవస్థానం కు వెళ్లే మార్గంలో ఉండడంతో ఆమార్గంలో ప్రయాణించే ప్రయాణికులు భక్తులు అటువంటి సూచిక ఉండడంతో తమ బాధను విచారాన్ని వ్యక్తపరిచారు. మేలుకొన్న అధికారులు తొలగింపజేయడంతో భక్తులు ప్రయాణికులు ప్రత్యేక అభినందనలతో పాటుగా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఎడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జులై 6( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోగల రిపోర్టర్ షైక్ తన్వీర్ తమ్ముడు షేక్ పర్వేజ్,మున్సిఫ్ టీవీ రిపోర్టర్ 2 నెలల పసివాడు గుండె సంబంధిత వ్యాధితో మూడు రోజుల క్రితం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం పాత్రికేయుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కలత కలత చెందవద్దని ధైర్యాన్ని నూరిపోశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కౌన్సిలర్లు, రాజుర సత్యం నిమ్మల రమేష్ కాంగ్రెస్ నాయకులు అంకం రాజేందర్ గొర్రె గంగాధర్ మేష సతీష్ ,తదితరులు ఉన్నారు.

## పి ఆర్ టి యూ టి ఎస్ ఆధ్వర్యంలో 2026 సభ్యత్వ కార్యక్రమం



**సోన్, జులై, 06 (ప్రజా జ్యోతి):** మండలంలోని వివిధ పాఠశాలలో సోమవారంనాడు పాఠశాల లో పి ఆర్ టి యూ టి ఎస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా నిర్మల్ జిల్లా అధ్యక్షులు తోట నరేంద్ర బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేయాలని, 50% ఫిట్మెంట్ తో కూడిన పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని ప్రవేశ పెట్టాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ తెచ్చి పదోన్నతులు కల్పించాలని, మరియు ఇతర ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడుతూ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సోన్ మండల అధ్యక్షులు కే. భూమా రెడ్డి, ప్రధానకార్యదర్శి కుంట సాయికుమార్, అసోసియేట్ అధ్యక్షులు బి. నగేష్ మరియు పి ఆర్ టి యు రాష్ట్ర ,జిల్లా, మండల బాధ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి జివికె, ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ ఆధ్వర్యంలో రిఫ్రెషర్ శిక్షణ



సిరికొండ, జూలై 6, (ప్రజా జ్యోతి)జివికె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ ఈ ఎం టిలు, పైలట్‌లకు నాలుగు రోజుల పాటు రిఫ్రెషర్ శిక్షణ నిర్వహించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ శిక్షణలో అత్యవసర సేవల నాణ్యతను మరింత మెరుగుపరచే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ఎంటిలకు ఉచిత ఆసుపత్రి సేవలు, రోగి సంరక్షణ, అత్యవసర వైద్య చికిత్సలు, మెడికల్ ప్రోటోకాల్స్ తదితర అంశాల పై శిక్షణ అందించగా,పైలట్‌లకు సురక్షిత డ్రైవింగ్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, రోడ్డు భద్రత, వాహన నిర్వాహణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణను ట్రైనర్లు గజేంద్ర, రహీమ్ నిర్వహించగా జిల్లా మే నేజర్లు సూరం శేఖర్, మనోహర్ సమన్వయంతో, ప్రోగ్రా మ్ మేనేజర్ సమ్రాట్ ఆధ్వర్యంలో విజయవంతంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా 108 సిబ్బంది అత్య వసర సేవలను మరింత సమర్థవంతంగా అందిం చేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకున్నారు.

## డీజీపీ ఆదేశాల అమలుపై జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



ఖానాపూర్ జూలై 6 (ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో జారీ చేసిన ఆదేశాల అమలు (యాక్షన్ టేకెన్ ) మరియు కంప్లయన్స్ (కంప్లెయిన్స్ )పై సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల సత్వర విచారణ, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, విజిబుల్ పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్ వారెంట్ల అమలు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘా, ప్రజల ఫిర్యాదులపై తక్షణ స్పందన తదితర అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల సమీక్షించారు.డీజీపీ ఆదేశాలను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో కచ్చితంగా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి వెంటనే కంప్లయన్స్ నివేదికలను సమర్పించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిలసూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తో పాటు భైంసా అదనపు ఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీఐలు), స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్‌హెచ్‌ఓలు), సబ్‌ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో దొంగల హల్‌చల్ తాళం వేసిన ఇళ్లే టార్గెట్

సోనాల, జూలై 06 (ప్రజాజ్యోతి ): సోనాల మండల కేంద్రంలో ఇటీవల దొంగల సంచారం పెరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు ప్రయత్నిస్తున్న ఘటనలు స్థానికుల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి.తాజాగా సోనాల మండల కేంద్రానికి చెందిన దండారి వెంకటరమణ (టీచర్)కు చెందిన పాత ఇంటిని దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. ప్రస్తుతం వారు నిర్మల్‌లో నివాసం ఉంటుండటంతో సోనాలలోని వారి ఇల్లు తాళం వేసి ఉంది. ఈ విషయాన్ని గమనించిన దొంగలు రాత్రి సుమారు 1:30 గంటల సమయంలో గడ్డపారతో ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు. అయితే తాళం పగుల గొట్టే సమయంలో వచ్చిన శబ్దం విని చుట్టుపక్కల నివాసితులు బయటకు రావడంతో దొంగలు అక్కడే చెప్పులు, గడ్డపార వదిలేసి పరారయ్యారు. ముగ్గురు దొంగలు అపాచీ బైక్‌పై వచ్చినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో సోనాల గ్రామ సర్పంచ్ యాళ్ల బిందుజ సుదీర్ రెడ్డి గ్రామ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జగ్జీవన్ చౌక్ వద్ద నిబంధనల కు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పా టు చేసిన 18 మందిపై కేసు నమోదు

**ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారితో పాటు ఫ్లెక్స్ షాపు యజమానులపైనా కేసులు**

**ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు**

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**







ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి) ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ జారీ చేసిన నిబంధనలను అతిక్రమించి ఆదిలాబాద్ పట్టణంలోని జగ్జీ వన్ చౌక్ ప్రధాన కూడలి వద్ద అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన 18 మంది పై ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చే సినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.ఈ కేసులో నిందితులుగా రాజు, రోహిత్ షిండే, మహంకాళి అజయ్, యానం నర్సింగరావు, ఫిరంగి మల్లేష్, సోమ ప్ర శాంత్, భూపేందర్, రాజు, శ్రీ కాంత్ రెడ్డి, సురేందర్, నరేష్, శరత్, గణేష్, శ్రీను, ఇంతి యాజ్‌లతో పాటు ఫ్లెక్సీలను తయారు చేసి ఏర్పాటు చేసిన వాసవి ఫ్లెక్స్ యజమాని నాగరాజ్, ఎస్ఆర్‌డీ ఫ్లెక్స్ యజమాని, సునీల్ ఫ్లెక్స్ యజమాని సునీల్ లపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు సంభవిస్తే ప్రమాదాలకు సంబంధించిన కేసులలో సైతం వీరిని నిందితులుగా ఉంచబడుతుందని తెలిపారు.ప్రధాన కూడళ్లలో నిబంధన లకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు విజిబిలిటీ తగ్గి ట్రాఫిక్ సంకేతాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు ఆస్కారం ఏర్ప డుతుందని తెలిపారు. అను మతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారితో పాటు వా టిని తయారు చేసి ఏర్పాటు చేసే ఫ్లెక్స్ షాపు యజమాను లపైనా చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## బాబాపూర్, పంగిడి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**విడతల వారిగా అర్హుల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**



ఖానాపూర్ జూలై 6( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మండలం బాబాపూర్,పంగిడి గ్రామాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు, లబ్ధిదారులకు అందించిన ఇందిరమ్మ ఇళ్ల పనులను పర్యవేక్షించారు,ప్రభుత్వం అందిస్తున్న ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు అభివృద్ధి పనులను గ్రామంలో పర్యటిస్తూ చూసారు.గ్రామంలో అభివృద్ధికి అటవీ శాఖ అధికారులు అడ్డుపడొద్దు అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు.బాబాపూర్ లో ఒంటరి మహిళకు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ లో పెద్దమ్మ తల్లి దర్శించి ప్రత్యేక పూజలు చేసి

**సరస్వతి కెనాల్ నీ పరిశీలించిన ఎమ్ ఎల్ ఎ వెడ్మ బొజ్జు పటేల్**





ఖానాపూర్ జూలై 6( ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలం సింగపూర్ లో పెద్దమ్మ తల్లి బోనాలు జాతర మహోత్సవంలో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు సింగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్ర వేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం,ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు ,ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు అనంతరం సరస్వతి కెనాల్ నీ సందర్భించి ఎమ్మెల్యే వరద నీరు వల్ల పంట నష్టపోకుండా రైతులు జాగ్రత్త పడాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు రూలర్ తో 121 మోడీ ఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం

**పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వాహణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**చిన్నపిల్లలకు, మహిళలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్యలు**
**అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి**
**మాడిఫైడ్ సైలెన్సర్లు కనిపించిన, అనధికారికంగా పోలీస్ సైరన్ వినియోగించిన జిల్లా పోలీసులకు సమాచారం అందించాలి**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పట్టణంలో యువత తమ వాహనాలకు మో డిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు, మహిళలకు, వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నెల రోజులుగా పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలో 121 మోడీఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే బిగించి వాహనదారులకు విడిచి పెట్టారు. ఇలా సేకరించిన 121 మో డిఫైడ్ సైలెన్సర్లను సోమవారం స్థానిక కలెక్టర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సమక్షంలో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువత ప్రజలకు ఇబ్బం దులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూ డదని సూచించారు. ఇకనుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడు తుందని, మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. స్థానిక మెకానిక్‌లకు తెలియ జేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సై లెన్సర్లను బిగించమని



విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలిపారు. నిబంధనలు అతిక్ర మించి పోలీస్ సైరన్‌ను అనధికారికంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మాడిఫైడ్ సైలె న్సర్లపై లేదా పోలీస్ సైరన్‌ను వినియోగిస్తున్న వారి ఫోటోను తీసి ఆ సమాచారాన్ని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 871265992 2 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఇప్పటివరకు పట్టణంలో స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కు మార్, ప్రణయ్ కుమార్, ఎస్ ఐ లు దేవేందర్, ప్రణయ్ కు మార్, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగె పు బొర్రన్న డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతాంగం అత్యంత దయనీయా దుస్థితిలో ఉండి, అత్యంత నిర్లక్ష్యానికి గురి ఔతున్నదని కౌలు రైతులేనని అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అర్లి (బి )గ్రామానికి చెందిన కౌలు రైతులతో మాట్లాడుతూ వారు సాగుచేస్తున్న పంట భూములలో వివిధ రకాలైన పం డించిన పంటలను మార్కెట్లో కౌలు రైతు పేరిట అమ్ము కుం దామంటే అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్న దృశ్యాలను చూస్తున్న క్రమంలో ఇప్ప టికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వారికీ 2011 భూ ఆదికృత వాస్తవ సాగుదారుల చట్టాన్ని అమ లు చేసి కౌలు రుణహర్హత కార్డులు ఇచ్చే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాల నీ రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతులకు రుణహర్హత కార్డుల వలన భూ యజమా నికి ఎలాంటి సంబంధం లేకుం డానే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకోవ డానికి అవకాశాలు ఉంటాయ ని,తాము పండించిన పంట అకాల,అతిబారివర్షాలకు పంటలు నష్టపోతే నష్టపరిహారం వచ్చేవిదంగా, తమ పంటలను మార్కెట్లో అమ్ముకునే పెసులుబాటు కల్పించే విదంగా అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఎలాంటి భూమిలేని కౌలు రైతులకి రుణార్హత కార్డుతో పాటు రైతు భరోసాతో పాటు రైతు భీమా ఉండేవిదంగా చూడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 28,763 మంది కౌలు రైతులున్నట్లు తమ నిర్ధారణలో తేలిందని అన్నారు. ప్రతి ఏడాదిలో కౌలు రైతులే ఎక్కువగా ఆత్మహత్యలు చే సుకున్నట్లు తమ నిజనిర్దారణలో తేలిందని,మరొకపక్క తాము సాగుచేసే పంట భూ మికి కౌలు డబ్బులు, పంట పెట్టుబడికి అయ్యే ఖర్చులకు ప్రయివేట్, వడ్డీ వ్యాపారస్తు లనే ఆశ్రయించవలసిన అవ సరం ఉందని అయన అన్నా రు. గుర్తింపు కార్డు ఆధారంగా అన్ని ప్రభుత్వ పథకాలు వా స్తవ సాగుదారులుగా ఉన్న కౌ లు రైతులకి అందించాలని, జి ల్లాలో ఉన్న వివిధ రకాలైన బ్యాంకుల ద్వారా కమిటీ వేసి వారి ద్వారా నిర్ధిష్టమైన ఆదే శాలు జిల్లా యంత్రాంగం ఎల్ ఈ సి కార్డు ఆధారంగా పంట రుణాలు ఇచ్చేలా చూడవల సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ప్రస్తుత ఈ ఖరీఫ్ సీజన్లో పత్తి, సోయ బిన్, అంతర పంటగా కందు లు, మొక్క జొన్న, పంటలను సాగుచేసుకునే విదంగా స్థాని క వ్యవసాయ అధికారులు ధ్రువీకరించి కౌలు రైతుల అ డంగల్ పహాణిలో 16 వ కా లంలో ఖాస్తుదారి పేరిట ఉండే విదంగా చూడాలని అయ న అన్నారు. ఇందులో పాల్గొ న్న వారు కిసాన్ మిత్ర పీల్డ్ కోఆర్డినేటర్, ఆవుల రాకేష్ ఆశరెడ్డి వెంకన్న , దత్తు, స్వా మి, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో గేదె మృతి

**కడెం, జులై 6(ప్రజా జ్యోతి):** విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కడెం మండలంలోని మాసాయి పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్ర కారం. గ్రామానికి చెందిన యువరైతు మామిడిపల్లి రవీందర్ కు చెందిన గేదెలు సోమవారం ఉదయం మేతకు వెళ్లిన సమయంలో గ్రామంలోని రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ట్రాన్స్ పార్మర్ వైరుకు ఒక గేదె తగిలి అక్కడికక్కడే మృతి చెందడంతో బర్ల కాపరి గ్రామస్థులకు సమాచారం అందించాడు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు హుటా హుటినఅక్క డికి చేరుకున్నారు. విద్యుత్ అధికారులు, వెటర్నరీ ప్రభు త్వ అధికారులు అక్కడికి చే రుకొని గేదె మృతి చెందిందని నిర్ధారించారు. గేదె మృతి చెం దడంతో బాకీ చేసి మరి నూతనంగా గేదెల పెంపకం పెట్టుకు న్న యువరైతు రవీందర్ కన్నీ రు మున్నీరయ్యారు. మృతి చెందిన గేదె విలువ దాదాపు 80 వేల వరకు ఉంటుందని, విద్యుత్ అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని రవీందర్ అధికారులనుకోరారు.



## ప్రజావాణి దరఖాస్తులు త్వరి తగతిన పరిష్కరించాలి

ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 6 (ప్రజా జ్యోతి)** ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖా స్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మందమ కరందు అధికారులను ఆదే శించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూ చించారు.కడెం మండలందో స్తునగర్ గ్రామానికి చెందిన మారుతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బోథ్ మండలం అందూరు గ్రా మానికి చెందిన ఆత్రం గంగా రాం రైతు భరోసా పథకం లబ్ధి కల్పించాలని కోరారు. జైనూర్ మండలం జైనూర్ గ్రామానికి చెందిన దివ్యభారతి ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేం దుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నార్నూర్ మండలం మహాగావ్ గ్రామానికి చెందిన రవళిక ల్యాప్‌టాప్ మంజూరు చేయా లని వినతి సమర్పించగా, కౌటాల మండలం కౌటాల గ్రా మానికి చెందిన గ్రామస్తులు పట్టాల మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల లబ్ధి, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సం బంధించిన సమస్యల పరి ష్కారం తదితర అంశాలపై తమ వినతి పత్రాలను సమర్పించారు.ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరి తగతిన పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి మంద మకరం దు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పోడు భూముల సమస్యలపై మైనార్టీ మంత్రి అజారుద్దీన్ ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ షాదీఖాన మంజూరు చేయాలి**

**పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి**

**ఖబరస్తాన్, ఈ ద్గాలకు కాంపౌండ్ వాల్ లు మంజూరు చేయాలి**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)** బోథ్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఉన్న మైనారిటీల సమ స్యలను పరిష్కరించాలని ముఖ్యంగా పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని మైనారిటీ శాఖ మంత్రి అజా రుద్దీన్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇచ్చోడ, గుడి హత్నూర్ మండలంలోని కేష వపట్నం, బాబ్జిపేట్, గుండాల, లింగాపూర్, జోగిపేట్, ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యల పరిష్కా రం కొరకు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ని మర్యాద పూ ర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విన తిపత్రంలో పేర్కొన్న సమస్యలు నియోజకవర్గంలోని పోడు సాగుదా రులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులను మంత్రి దృ ష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ఆ ర్హులైన రైతులకు అటవీ హ క్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే మైనార్టీ వర్గాలకు సంబంధించిన ఖబర స్తాన్, ఈద్గాలకు కాంపౌండ్ వాళ్ళు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చోడ మండల కేంద్రంలో షాదీఖాన ఏర్పాటు కొరకు ప్రభుత్వం వ ద్ద ప్రతిపాదన పెట్టడం జరిగిం దని దాన్ని కూడా అధికారిక మంజూరు చేయాలని కోరా రు. మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కేషవపట్నం సర్పంచ్ అల్తాఫ్, సదర్ ఇబ్రహీం, సాదిక్, షేక్ సాదిక్, జాకీర్, ఖమర్, జామ్మ తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ లో ఘనంగా జగ్జీ వన్ రామ్ వర్ధంతి







**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదిలాబాద్ జిల్లాలో అధికారులు, అనధి కారులు, రా జకీయ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జగ్జీవన్ చౌక్‌లోని ఆయన విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముని సిపల్ చైర్ పర్సన్ అనూష, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి సు నీత, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, కుల సంఘాల నా యకులు, ఇతర ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎస్సి విభా గం ఆధ్వర్యంలో బాబుజగజీ వన్ రామ్ వర్ధంతి**

బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కాం గ్రెస్ ఎస్సి విభాగం చైర్మన్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి బాబు జగ్జీవన్ రామ్ అమర్ రహే అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అ తిథిగాఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ దేశ స్వాతంత్ర పోరాటం లోనే కాకుండా, స్వతంత్ర భా రత నిర్మాణంలో బాబు జగ జీవన్ రామ్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం ఆ యన చేసిన కృషి చిరస్మరణీ యమని కొనియాడారు. సుదీ ర్ఘకాలం కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాం గ్రెస్ ఎస్సి విభాగ అధ్యక్షులు పరమేశ్వర్ తో పాటు , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గౌలి సంజయ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగ జనరల్ సెక్రెటరీ దుర్గం శేఖర్, జిల్లాకాం గ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ మంగేష్ దేవతడే, మంథని సోనియా, ఫహీం, కంట రామ్ రెడ్డి, చిట్యాల గంగన్న, మానాల లింగన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారి పైన కేసు నమోదు

**సారంగాపూర్, జులై 06,**ప్రజా జ్యోతి సాయంత్రం సారంగాపూర్ లోని త్రినేష్ దాబా లో పేకాట ఆడుతున్న ఏడుగురి పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని,పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి 10,440/- రూపాయలు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.వీరి వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతోనే రైతు లకు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజ నాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**






**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 6 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు ను పెద్ద ఎత్తున ప్రోత్సహించా లని, సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆ దేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉద్యానవన శాఖ అధి కారులు, ఆయిల్‌పామ్ కంపె నీల ప్రతినిధులు, ఆయిల్ పా మ్ సాగు చేస్తున్న రైతులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు అత్యంత అనుకూల మైన వాతావరణం, భూములు ఉన్నాయని, దీనిని రైతులు స ద్వినియోగం చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించా లన్నారు. ప్రభుత్వం అందిస్తు న్న సబ్సిడీలు, ఇతర ప్రోత్సా హకాలను రైతులకు సకాలంలో అందేలా చూడాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో మొక్కల నాటడం నుండి దిగుబడి వచ్చే వరకు రైతుల కు అవసరమైన సాంకేతిక ప రిజ్ఞానాన్ని, సలహాలను నిరం తరం అందుబాటులో ఉంచా లని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు రైతులతో నిరంతరం సంప్ర దింపులు జరపాలని, అవస రమైన నాణ్యమైన మొక్కలను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. రైతులు పండించిన దిగుబడిని కొనుగోలు చేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, రైతులకు మద్దతు ధర లభిం చేలా తగిన చర్యలు తీసుకో వాలన్నారు. దీర్ఘకాలంలో ఆ యిల్‌పామ్ సాగు వల్ల రైతు లకు చేకూరే ఆర్థిక ప్రయోజ నాలను ఈ సందర్భంగా ఆ యన వివరించారు.ఈ స మావేశంలో చీఫ్ ప్లాంటేషన్ ఆఫీసర్ బిరెడ్డి సింగ రెడ్డి, డీ ఏఓ రవీందర్ సింగ్, ఉద్యా నవన అధికారి నర్సయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధి కారులు, ఆయిల్‌పామ్ కం పెనీల మేనేజర్లు, ప్రజాప్రతి నిధులు, రైతులు, ఇతర అధి కారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# రుద్రారంలో భారీ మొరం స్కామ్.. కలెక్టర్ ఆదేశాలతో స్పందించి రంగంలోకి అధికారులు

**58 గుంటల్లో 60 వేల టన్నుల మైనింగ్ దోపిడీ ప్రభుత్వ ఖజానాకు రూ. 2 కోట్ల పైగా నష్టం**

**క్షేత్రస్థాయిలో భారీగా ముడుపుల ఆరోపణలు లికేవలం 'ఫైన్' కాదు.. ఆస్తుల నుంచి 'రికవరీ' చేయాలని లీడర్ల డిమాండ్**



**జులై 6,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి):మండల పరిధిలోని రుద్రారం శివార్లలో వెలుగుచూసిన భారీ మొరం అక్రమ తవ్వకాల వ్యవహారం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. లీజు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి ఏకంగా 60 వేల టన్నుల మేర ప్రభుత్వ సంపదను లూటీ చేసిన ఈ స్కామ్ లో.. ఇప్పుడు అందరి కళ్లు మైనింగ్, రెవెన్యూ శాఖల నెక్స్ట్ యాక్షన్ పైనే ఉన్నాయి. కలెక్టర్ ఆదేశిస్తేనే కదులుతారా? అధికారుల నిఘా శూన్యం! రుద్రారం పరిధిలో ప్రతిరోజూ వందలాది లారీల మొరం యథేచ్ఛగా ఇల్లీగల్గా తరలిపోతున్నా, కళ్లముందే కొండలు కరిగిపోతున్నా లోకల్ రెవెన్యూ, మైనింగ్ స్టాఫ్ కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కుల నుంచి క్షేత్రస్థాయి అధికారుల కు నెలవారీగా భారీ మొత్తంలో ముడుపులు ముడుతుండటం వల్లే ఇంత జరుగుతున్నా సైలెంట్ గా ఉన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మంగళవారం మండల మాజీ ప్రజాప్రతినిధులు, లీడర్లు నేరుగా జిల్లా కలెక్టర్ హరితను కలిసి వినతిపత్రం సమర్పించి, ఆమె ఫోన్ ద్వారా గట్టిగా ఆదేశించే వరకు లోకల్ ఆఫీసర్లలో ఎలాంటి చలనం లేకపోవడం ఈ ఆరోపణలకు బలంచేకూరుస్తోంది.

**58 గుంటల్లో 60 వేల టన్నులు.. ఎలా సాధ్యం?:**
కేవలం 58 గుంటల భూమిలోనే 60 వేల టన్నుల తవ్వకాలు ఎలా సాధ్యమని కొందరు భావించినప్పటికీ, మైనింగ్ డిపార్ట్మెంట్ లెక్కింపుల ప్రకారం ఇది వందకు వంద శాతం నిజమని తెలుస్తోంది. ఇక్కడ అక్రమార్కులు రూల్స్ ను పూర్తిగా ఉల్లంఘించి ఏకంగా 20 అడుగులకు పైగా లోతుకు వెళ్లి, మూడు అంతస్తుల భవనం లోతున కొండలను తవ్వి పిండి చేశారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్ వాల్యూ ప్రకారం లెక్కిస్తే.. ఈ దోపిడీ వల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ. 2 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం.

**'ఫైన్' వర్సెస్ 'రికవరీ'.. అసలు మతలబు ఇదే!**
నిన్న క్షేత్రస్థాయి పరిశీలనలో మైనింగ్ అధికారులు కేవలం చట్టప్రకారం 'ఫైన్' (పెనాల్టీ) వేస్తామని చెబుతుండగా, స్థానిక లీడర్లు మాత్రం పూర్తి 'రికవరీ' చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. కేవలం నోటీసు ఇచ్చి ఫైన్ వేస్తే, అక్రమార్కులు కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకోవడానికో లేదా లోపాయికారీ సెటిల్మెంట్లతో ఫైన్ మొత్తాన్ని కాగితాలపై తగ్గించుకోవడానికో లూప్హోల్స్ ఉంటాయని లీడర్లు భావిస్తున్నారు. అలాకాకుండా, ప్రభుత్వ సంపదను దొంగిలించి నందుకు గాను ఆ పూర్తి మార్కెట్ విలువను 'రెవెన్యూ రికవరీ చట్టం' కింద వారి ఆస్తుల నుంచి పూర్తిగా రాబట్టాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ వ్యవహారంలో కలెక్టర్ హరిత జోక్యం చేసుకుని ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారో, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తారో లేదో చూడాలి.

## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై ముగిసిన వాదనలు

**తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు, పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు లో వాదనలు ముగిసాయి. కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుంది. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుంది.. బెయిల్పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగిసాయి. నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ వేసారు.

## ఓటు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.

**జయశంకర్ భూపాలపల్లి. :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్యా, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు.?ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు

## ట్రాన్స్ జెండర్స్ స్వయం ఉపాధితో రాణించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ట్రాన్స్జెండర్ల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ?ఈఆర్ఎస్ పథకం కింద మహిళా శిశు, వయోవృ ద్ధులు, ట్రాన్సజెండర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఆర్ఎస్ పథకం కింద ఎంపికైన ఒక ట్రాన్స్జెండర్ కు 75 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ?ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో రాణించాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్జెండర్ల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్జెండర్లు సమాజంలో ఎవరికీ తీసిపోకుండా గౌరవప్రదమైన జీవనం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. వారు స్వయం

## అంగన్వాడీలకు అదనపు విధులు రద్దు చేయాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్కు వినతి**



**ఆసిఫాబాద్, జూలై 6 ప్రజా జ్యోతి** అంగన్వాడీ టీచర్లకు అప్పగించిన బూత్ స్థాయి అధికారి, ప్రత్యేక ఓటరు సర్వే విధులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ, అదనపు విధుల కారణంగా అంగన్వాడీ సేవలు, ప్రీ-స్కూల్ విద్యకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మినహాయింపు సూచించినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. విధులను రద్దు చేయాలని, లేకుంటే ప్రత్యేక ఓటరు సర్వే విధులకు అదనపు పారితోషికం, సర్వే పూర్తయ్యే వరకు అంగన్వాడీ విధుల నుంచి మినహాయింపు, ప్రతి గ్రామానికి కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది నియామకం, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపు వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వినోద, నిర్మల, అరుణ, లలిత, సునీత, పుష్ప, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్లో సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**8వ రోజుకు చేరిన అధికారుల ఆందోళన కార్యక్రమం**



**మంచిర్యాల, 6,జూలై ( ప్రజా జ్యోతి):** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సింగరేణి అధికారులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సిఎంఓఏఐ పిలుపు మేరకు శ్రీరాంపూర్ ఏరియాలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొంటున్న అధికారులకు భారతీయ జనతా పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు.శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులకు మద్దతు తెలిపారు.సోమవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కిరణ్ కుమార్ (డిప్యూటీ మేనేజర్, ఐకే ఓసీ), జగదీష్ (డిప్యూటీ మేనేజర్, ఆర్కే-7), శశికుమార్ (అండర్ మేనేజర్, ఎస్ఆర్పీ-1), రవితేజ (అండర్ మేనేజర్, ఐకే-1ఏ), హరీష్ (ఏఈ) తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, అధికారుల న్యాయమైన డిమాండ్లను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా పే అప్గ్రేడేషన్, పీఆర్పీ చెల్లింపులతో పాటు ఇతర సమస్యలపై యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు.